## టీటీడీకి ఆర్ఎస్ బ్రదర్స్ రూ.3.70 కోట్ల భారీ విరాళం

**తిరుమల మేజర్ న్యూస్:** హైదరాబాద్‌కి చెందిన ఆర్ఎస్ బ్రదర్స్ సంస్థ ఎండీలు పొట్టి వెంకటేశ్వర్లు, రాజమౌళి, ప్రసాద్‌రావు, మాలతి లక్ష్మీకుమారి టీటీడీకి రూ.3.70 కోట్ల విరాళాన్ని బుధవారం తిరుమల శ్రీవారికి విరాళం అందజేశారు. తిరుమలలోని శ్రీవారి ఆలయం చెంత టీటీడీ అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరికి అందించారు.




18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 29 ఆగస్టు 2024 | పేజీలు 8





## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంలో నాయీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు శాంతారామ్ ఆధ్వర్యంలో చంద్రబాబు ఫొటోకి పాలాభిషేకం చేసి టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయంలో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణ చేతివృత్తిదారులకు కనీస వేతనం రూ.25 వేలు పెంచుతూ, దేవాలయ ఆలయ కమిటీ బోర్డులో ఒక కమిటీ సభ్యుడు ఉండేనట్లు నిర్ణయించడం చాలా సంతోషంగా ఉందని, నాయీ బ్రాహ్మణ కులస్తులందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు శాంతారామ్, కుప్పం నియోజకవర్గం అధ్యక్షులు ఎన్. జ్యోతిష్, కమిటీ సభ్యులు పెద్దలు ఎం.ఆర్ సుబ్రహ్మణ్యం, వి రమేష్, నాగేంద్రబాబు, వి లోకేష్, ఎస్ రవి, బి ఎస్ మురుగేష్, నాగరాజులు, గంగరాజులు, రామ్మూర్తి, విజయ్, భాస్కర్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉపాధి పనులపై సమీక్ష



**గూడూరు, మేజర్‌న్యూస్:** గ్రామ సభల్లో నిర్ణయించిన పనులపై ఎపిడి వర ప్రసాద్ క్షేత్ర సహాయకులతో సమీక్ష నిర్వహించారు. బుధవారం ఉదయం ఉపాధి కార్యాలయంలో క్షేత్ర సహాయ కులతో నిర్వహించిన సమావేశంలో ఇటీవల నిర్వహించిన గ్రామసభల్లో ఆమోదం పొందిన పనుల నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం పిడి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో సైతం ఉపాధి పనులపైనిర్వహించిన సమీక్షలో పాల్గొని గూడూరు డివిజన్‌లోని పనులపై వివరించారు. ఈ సమావేశంలో ఎపిఓ గిరిబాబు, సాంకేతిక సహాయకులు క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## సారా స్థావరాలపై దాడులు.. 200 లీటర్ల ఊట ధ్వంసం



వెదురుకుప్పం, మేజర్‌న్యూస్: మండలంలోని నాటు సారా స్థావరాలపై వెదురుకుప్పం పోలీస్ సిబ్బందితో బుధవారం దాడులు నిర్వహించినట్లు ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు. మండలంలోని కురివి కుప్పం గ్రామ సమీపంలో నాటు సారా కాస్తున్నారన్న సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా 200 లీటర్ల నాటు సారా ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్సై తెలిపారు. నాటు సారా క్రయవిక్రయాలపై నిఘా ఉంచినట్లు ఆయన తెలిపారు.

## బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ కొండప్ప నాయుడు



**తడ, మేజర్‌న్యూస్:** తడ నూతన ఎస్సైగా కె. కొండప్ప నాయుడు బుధవారం బాధ్యతలు చేపట్టారు జిల్లా ఎస్పీ సాధారణ బదిలీలో భాగంగా తిరుపతి విఆర్ నుంచి తడకు బదిలీ అయ్యారు ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ నరసింహారావు తిరుపతి విఆర్‌కు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టడానికి విచ్చేసిన ఎస్సై కు పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఈ ప్రాంతంలో శ్రీ సిటీ, మాంబట్టు సెజ్ లు ఉన్నాయని కంపెనీలకు వెళ్లే బస్సులు ప్రజలకు ట్రాఫిక్ సమస్య, ఇబ్బంది కలగకుండా ఉండేవిధంగా తగు చర్యలు చేపడతానని అన్నారు.

## నేడు కుప్పంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**- జిల్లా కలెక్టర్**

**కుప్పం, మేజర్ న్యూస్:** నేడు (గురువారం) కుప్పం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంను ఉ.10 గం.ల నుండి మ.1 గం.వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి నియోజక వర్గ, మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని, నియోజకవర్గ ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఈ కార్యకమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## ద్విచక్ర వాహనాలు వేలంలో రూ.47,790 ఆదాయం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** సర్కిల్ పరిధిలో ఎస్ఆర్ పురం, వెదురుకుప్పం, కార్వేటినగరం ,పాలసముద్రం, మండలంలో నాటు సారా తరలిస్తూ పట్టుబడిన వాహనాల సంబంధించి వేలంపాట నిర్వహించగా దీంట్లో 47,790 ఆదాయం ఇచ్చినట్లు సీఐ హనుమంతప్ప, ఎస్ఐ శివ శంకర్ తెలిపారు. అదేవిధంగా వివిధ కేసుల్లో పట్టుబడిన 264 మధ్య సీసాలు ధ్వంసం చేశారు, పాలసముద్రం మండలం సంబంధించి 390 నాటు సారా మద్యం 17 లీటర్లు, ధ్వంసం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ బి అదనపు ఎస్పి ఎస్సీబీ పోలీసులు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## నేటి నుండి భారత ప్రజారోగ్య, ఏపీ సామాజిక శాస్త్ర సంఘాల సంయుక్త సమావేశం

**- ఎస్వీ మెడికల్ కళాశాల వైద్య ప్రతినిధుల పిలుపు**




**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక శాస్త్ర భారత ప్రజా ఆరోగ్య సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 29 , 30 , 31 తేదీలలో జంతువుల నుంచి 75% మానవులకు వ్యాధులు సంక్రమిస్తాయని.. దీనిపై మూడు రోజులు పాటు జరుగు సదస్సు కు దేశవ్యాప్తంగా 500 మంది డెలిగేట్స్ హాజరుకానున్నారని.. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో ప్రజా ఆరోగ్య సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సునీత సిరిగిరి, జాయింట్ సెక్రెటరీ వీరకిరణ్, డాక్టర్లు రామాంజనేయులు, యుగేందర్, మధుసూదన్ రెడ్డిలు తెలియజేశారు. వీరు మాట్లాడుతూ.. ప్రభుత్వ రుయా హాస్పిటల్, ఎస్ వి మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో జరుగు ఈ అరుదైన సదస్సుకు అధిక సంఖ్యలో వైద్య బృందాలు హాజరుకానున్నట్లు తెలియజేశారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం బాలికల ఉన్నత పాఠశాలలో అల్లూరి సీతారామరాజు వాకర్స్ అసోసియేషన్, గౌరవ అధ్యక్షులు నడింపల్లి యువరాజు,ఉషోదయ వాకర్స్ అసోసియేషన్, పుత్తూరు గౌరవాధ్యక్షులు కోనేటి రవి రాజు,ఆధ్వర్యంలో తిరుపతి



టాటా క్యాన్సర్ హాస్పిటల్ (స్వీకర్) వాళ్లచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమం లో సుమారు 150మందికి పైగా ఉచిత వైద్యం, నోటి క్యాన్సర్, గర్భ క్యాన్సర్, ఇతర క్యాన్సర్ పరీక్ష చేసి సంబంధిత మందులను అందించడం జరిగింది, టాటా క్యాన్సర్ హాస్పిటల్ నుండి డాక్టర్ వెంకటయ్య బాబు, పి ఆర్ ఓ హేమంత్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు వాకర్స్ అసోసియేషన్, గౌరవ అధ్యక్షులు నడింపల్లి యువరాజు, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్, పుత్తూరు గౌరవ అధ్యక్షులు కోనేటి రవిరాజు, జిల్లా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రవి రాజు, పాఠశాల హెడ్మాస్టర్ గాయత్రీ దేవి, వేణుగోపాల్, వాకర్స్ అసోసియేషన్ పుతూరు అధ్యక్షులు బాబు, కార్యదర్శి రామ్మోహన్ వర్మ, ఉప కార్యదర్శి రమేష్ రాజు హెల్త్ డిపార్ట్మెంట్ అంబరీష్ రాజు, బిజెపి మండల అధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, నడింపల్లి రోహిత్, వాకర్స్ అసోసియేషన్ మెంబర్స్, మురళి, శివకుమార్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దర్గా ఉరుసుకి సుమన్‌కి ఆహ్వానం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి దర్గా హజరత్ జూమ్లే షాపీర్ దర్గా పీఠాధిపతి సయ్యద్ అహ్మద్ దర్గా నిర్వాహకులు సయ్యద్ బాబా ఫరీద్ ఆధ్వర్యంలో బుధవారం ప్రముఖ సినీ నటుడు డాక్టర్ సుమన్ తల్వార్ ని కలవడం జరిగింది. మర్యాదపూర్వకంగా కలిసి త్వరలో దర్గా ఉరుసు ఉత్సవాలకు మీరు రావాలని ఉరుసు కమిటీ సభ్యులు ఆహ్వానించడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందిస్తూ నేను ఆ దర్గాకి భక్తున్ని కాబట్టి కచ్చితంగా నేను గంధోత్సవం రోజు పాల్గొంటాను అని తెలిపారు. ఈరోజు సుమన్ పుట్టినరోజుగా సందర్భంగా స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించినాము దర్గా అంటే సుమన్ కి ప్రత్యేకమైన ఒక భక్తి భావన ఉంది అందుకుగాను దర్గాలో ఏ ఏ కార్యక్రమాలు జరుగుతాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఉరుసు కమిటీ ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరావు. ఆర్గనైజర్స్ న్యాయవాది గుమ్మలా రాజేశ్వరరావు, ఎంఎస్ జమురు బాదుషా, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ జూమ్లేష. రహీమ్ ఖాన్, మహమ్మద్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు మళ్లీ అస్వస్థత




**నాయుడుపేట, మేజర్ న్యూస్:** నెలరోజులు గడవక ముందే నాయుడు పేట గురుకుల పాఠశాలలో.. మళ్లీ విద్యార్థులకు అస్వస్థత.. అసలు ఏం జరుగుతుంది...? ఇప్పటికే ఏడు మంది.. అస్వస్థకు గురై చికిత్స పొందుతున్నారు. మరి కొంతమందిని గుట్టు చప్పుడు కాకుండా తల్లిదండ్రులను పిలిచి ఇంటికి పంపుతున్న వైనం.. బయట హాస్పిటలల్లో వైద్యం చేయించుకొని, కుదుటపడిన తర్వాత రమ్మని చెప్తున్నారు. విద్యార్థులు ఎందుకు పంపుతున్నారని ఉపాధ్యాయులని... ప్రశ్నించగా వినాయక చవితి సెలవులకు పంపుతున్నామని చెప్పారు. వినాయక చవితి సెలవులను ప్రభుత్వం ప్రకటించక ముందే.. నాయుడుపేట గురుకులంలో ముందస్తుగా వినాయక చవితి సెలవులు ఇస్తున్నారట..వినడానికి ఇది విడ్డూరంగా ఉన్నా.. ఇది బుధవారం ఉదయం నుంచి జరుగుతున్న నిజం.

## మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి

**- ఓజిలి గ్రామస్తుల మొర**

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థిని,విద్యార్థులు, రైతులు, మహిళలు, ఉద్యోగస్తులు, ప్రాధేయ పడుతున్నారు. వివరాల్లోకి వెళితే ఓజిలి గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో అతిపెద్ద గ్రామమైన ఓజిలి మండలం ఓజిలి గ్రామానికి బస్సు లేకపోవడంతో ఆ గ్రామ ప్రజలు మండల కేంద్రానికి రావాలన్న, నాయుడుపేటకి వెళ్లాలన్న, ఓజిలి నుంచి గూడూరు కి పోవాలన్న ఆటోల కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. మా గ్రామానికి గతంలో గూడూరు డిపో వారు బస్సు నడిపేవారు. ఇప్పుడు బస్సును రద్దు చేశారంటే ఇప్పటివరకు మళ్లీ బస్సును పునరుద్ధరించలేదని గ్రామస్తులు పేర్కొన్నారు. ఓజిలి గ్రామం నుండి కాలేజీ చదువుల కోసం అటు నాయుడుపేట, గూడూరు కి ఇటు మండల కేంద్రమైన విద్యార్థులు , ఉద్యోగస్తులు, రైతులు, ప్రజలు వెళ్తూ ఉంటారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో కాలేజీ విద్యార్థులు వ్యయప్రయాసలకు ఓర్చి కళాశాలకు వెళుతుంటారని గ్రామస్తులు అంటున్నారు. ఓజిలి గ్రామానికి రద్దయిన బస్సును మళ్లీ పునరుద్ధరించాలని , గ్రామ ప్రజల ప్రయాణ ఇక్కట్లను రూపుమాపాలని గ్రామస్తులు కోరుతున్నారు. విద్యార్థిని, విద్యార్థులు, మండల ప్రజలు, గ్రామ నాయకులు గ్రామానికి బస్సును పునరుద్ధరించేలా ఆర్టీసీ అధికారులను విద్యార్థినీ, విద్యార్థులు, అధికారులు, గ్రామస్తులు, మహిళలు కోరుతున్నారు. ఆర్టీసీ అధికారులు, ఉన్నతాధికారులు, స్పందించి మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ప్రాధేయ పడుతున్నారు.

## థాయిలాండ్ సదస్సుకు మహిళావర్సిటీ ఆచార్యులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** థాయిలాండ్ లోని ప్రిన్స్ ఆఫ్ స్కోంజలా యూనివర్సిటీ పటాని క్యాంపస్ లో ఈనెల 29, 30న జరిగే రీజనల్ నెట్వర్క్ ఆన్ పావర్టీ ఏరాడికేషన్ సెమినార్ కు శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆచార్యులు హాజరుకానున్నారు. ఈ సదస్సుకు 14 దేశాల ప్రతినిధులు హాజరై పేదరిక నిర్మూలనలో వివిధ దేశాల చేపడుతున్న విధానాలను పద్ధతులను వెల్ఫేర్ స్కీమ్స్ సంక్షేమ పథకాలు సవాలను ఏ విధంగా అధిగమించాలని అంశంలపై పరస్పరం చర్చించుకోనున్నారు. 14 దేశాలు కలిసి జాయింట్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ప్రొడక్ట్ సెమినార్ లో నిర్మాణతమైన ఫలితాలు పావర్టీ ఎరాడికేషన్ లో దోహదపడనున్నాయి. రెన్పర్ లో ఇండియా తరఫున శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పాలుపంచుకోవడం గర్వకారణంగా ఉందని రిజిస్ట్రార్ ఎన్ రజిని అసోసియేట్ డీన్ ఆర్ ఉష, సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ పిజోస్న తెలిపారు. మహిళా వర్సిటీ ఏ విధంగా ఉమెన్ ఎంపవర్మెంట్‌కు తన వంతు చేసే వివిధ ఆక్టివిటీస్ ఇంక్యుబేషన్ సెంటర్స్, కమ్యూనిటీ ఎంగేజ్మెంట్, జీవనోపాధి తదితర విషయాల గురించి వివరించినట్లు తెలియజేశారు.

# వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు

## – చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు

**యూదమరి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు రాన్నట్లు చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళప్రసాదరావు తెలిపారు. బుధవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జీవన ప్రమాణాలు పెరుగుదలకు వైద్య సదుపాయాలు పెరగాలన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు కార్పొరేట్ తరహాలో వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సైతం అధునాతన వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకొస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో వైద్య రంగంలో పెను మార్పులు రానున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతంలో సైతం అన్ని జబ్బులకు వైద్యం అందించే విధంగా చర్యలు ప్రారంభమయ్యాయని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యాదమరిలో అన్ని సదుపాయాలతో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు సి ఆర్ రాజన్, నేతలు అధికార అధికార ప్రముఖులు పాల్గొన్నారు.

## నేడు వేణుగోపాల స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో నేటి నుంచి పవిత్రోత్సవాలు నిర్వహించినట్లు ఆలయ అధికారులు సురేష్ కుమార్ తెలిపారు. మొదటిరోజు అంకురార్పణ, రెండో రోజు పవిత్ర మాల సమర్పణ నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో విజయవంతం చేయాలన్నారు.

# వైభవంగా సత్యభామ సమేత శ్రీకృష్ణ కల్యాణోత్సవం



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** శ్రీ కృష్ణాష్టమి జన్మదినం సందర్భంగా పెనుమూరు మండలం ఎగువ పూనేపల్లి గ్రామంలో సత్యభామ సమేత శ్రీకృష్ణుని కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిం చారు. గ్రామం లోని శ్రీకృష్ణ ఆలయాన్ని ఎంతో సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించి, ఆలయ ప్రాంగణంలో పచ్చ తోరణాలతో పెళ్లి పందిరిని ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో అర్చకుల ప్రత్యేక పూజతో హెూమ కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం ఉత్సవమూర్తులైన సత్యభామ సమేత శ్రీ కృష్ణ స్వామికి ప్రత్యేక పూల అలంకరణతో అర్చకుల వేదమంత్రాలు చరణ మధ్య కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ వీరేపల్లి హరిబాబు నాయుడు పాల్గొన్నారు. అనంతరం అర్చకులు వారికి సాంప్రదాయబద్ధంగా తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం ఉత్సవమూర్తులైన సత్యభామ సమేత శ్రీ కృష్ణ స్వామివారి ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు స్వామి వారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మొగిలీశ్వరుని హుండీ లెక్కింపులలో అక్రమాలు

## – టిడిపి నేత మంజునాథ్



**బంగారుపాళ్యం, మేజర్ న్యూస్:** బంగారు పాళ్యం మండలపరిధిలోని మొగిలీశ్వర ఆలయంలో ఆచారాలకు విరుద్ధంగా గ్రామ స్తులకు తెలియపరచకుండా హుండీ లెక్కింపు నిర్వహించడం సబబు కాదని స్థానిక టిడిపి నేత మంజునాథ్ ఆరోపించారు. సాధారణంగా గ్రామ పెద్దల సమక్షంలో ఆలయ అధికారులు హుండీ లెక్కింపు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని కానీ బుధవారం నిర్వహించిన హుండీ లెక్కింపు కార్యక్రమంలో గ్రామ పెద్దలకు సమాచారం లేకుండా నిర్వహించడంలో మతలబు ఏంటని ప్రశ్నించారు. ఇకనైనా మొగిలిశ్వరుడి ఆదాయానికి గండి పడకుండా అధికారులు , గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించాలని కోరారు.

# తాగు నీటి సమస్యకు సత్వరమే పరిష్కారం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరం లోని స్థానిక 15వ డివిజన్ నందు తాగునీటి ఎద్దడి అధికంగా ఉందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌కి స్థానిక ప్రజలు విన్నవిం చుకోగా సానుకూ లంగా స్పందిం చిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వెంటనే బోరు వేయించి నీటి సమస్యని పరిష్కరించాలని చిత్తూరు నగర పాలక అధికారులను ఆదేశించడంతో వారు వెంటనే బోరు వేయడం జరిగినదని, ఎంతో కాలంగా తీరని నీటి సమస్యను వెంటనే పరిష్కరించినందుకు గాను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కు సంబంధిత అధికారులకు 15 వ డివిజన్ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ప్రభుత్వ గర్ల్స్ హెూమ్‌ను పరిశీలించిన ఏపీ ఎస్సీసీపీసీఆర్ సభ్యులు సీతారాం

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి నగరంలోని సరోజిని దేవి రోడ్ లోగల ప్రభుత్వ బాలికల హెూమ్ ను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఇటీవల ఈహెూమ్ కు చెందిన విద్యార్థినిపై లైంగిక దాడి జరగడంపై సీతారాం ఆరా తీశారు,హెూమ్ సూపరింటెండెంట్ సి.నయోమి తోను ఇతర సిబ్బందితో మాట్లాడి సంభందిత వివరాలు అడిగి తెలుసుకున్నారు,హెూమ్ పర్యవేక్షకుల నిర్లక్ష్యమా,లేక ఇతర కారణాలేవైనా ఉన్నాయా అన్నదానిపై పూర్తి సమగ్ర నివేదిక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు అందజేయాలని జిల్లా ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నట్టు చెప్పారు,ఇప్పటికే ఇదే అంశంపై తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడారన్నారు. కట్టుదిట్టమైన భద్రతతో ఉండాల్సిన ఈ హెూమ్ విద్యార్థినులు ఇటువంటి లైంగిక దాడుల ఆరోపణలు తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయని అన్నారు,ఇటువంటి దాడులు భవిష్యత్ లో జరగకుండా లోతైన అధ్యయనంతో ప్రత్యేక దృష్టి సారించనున్నామని అన్నారు,జిల్లా ఉన్నతాధికారులు అందించే నివేదికను ఆధారంగా



హెూమ్ సిబ్బంది,అధికారులపై వివిధ క్రమశిక్షణా చర్యలు చేపట్టేందుకు వెనుకడుగు వేసేది లేదని సీతారాం చెప్పారు,అనంతరం పిల్లలకు అందిస్తున్న భోజన సదుపాయంపై బాలికలు,సిబ్బంది నుండి అడిగితెలుసుకున్నారు. ఈ సందర్శనలో జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ఎం.వసంత,సభ్యులు పి.వి.ఎస్.రవి కుమార్,పి.చంద్రశేఖర్ రెడ్డి,బి.మురళీ మోహన్,ఎల్.కృష్ణమ నాయుడు,జిల్లా బాలల సంరక్షణ అధికారి వి.శివశంకర్,తిరుపతి సిడిపిఓ.శివశంకర్ రెడ్డి,హెూమ్ వైద్యురాలు ఎన్.జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్కాన్ పోటీలలో విజేతలకు అభినందనలు..

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా జరిగిన ఇస్కాన్ లో నిర్వహించిన పోటీలలో శ్రీపద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాలకు చెందిన 10 మంది విద్యార్థులు నగదు, ప్రశం సాపత్రాలలు స్వీకరించారు. ఈ మేరకు బుధవారం బహుమతులు అందుకున్న విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి నారాయణమ్మ అభినందించారు. ఆమె మాట్లాడుతూ శ్రీకృష్ణుడు జగద్గురువు అని, మంచి స్నేహితుడు అన్నారు. శ్రీకృష్ణ కుచేలుల స్నేహబాంధవ్యాన్ని జీవితంలో అలవరచుకోవాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు. కళా శాల కో కరికులర్ కోఆర్డినేటర్ డా.కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థినులలో భక్తి భావాన్ని పెంపొందించడానికి పోటీలు ఉపయోగపడ తాయన్నారు. శ్రీకృష్ణుడు తన గురువైన సాందీపుని పట్ల చూపిన గౌరవ



భావాన్ని విద్యార్థినులు ఆచరించాలన్నారు. యూనియన్ ఇంచార్జి డా. బి. జ్యోతి, గణిత శాస్త్ర అధ్యాపకులు డా. ధనలక్ష్మి, డా. మమత, తెలు గు అధ్యాపకులు కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు కల్పించాలి

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించాలని పలమనేరు జాతీయ మానవ హక్కులు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా నాయకులు డివి మునిరత్నం, పార్థసారథి, మని డిమాండ్ చేశారు. బుధవారం పలమనేరు మానవ హక్కుల కార్యాలయంలో సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతులు



లేని కారణంగా ప్రజలు ఆర్ఎంపి,పిఎంపి వైద్యుల వద్దకు వెళ్లి చికిత్స చేసుకోవడం వలన రోగుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యం పై ప్రజలకు నమ్మకం లేకుండా పోవడం వలన కార్పొరేట్ ఆసుపత్రుల వద్దకు వెళ్లి వేలాది రూపాయలు అప్పులు చేసి వైద్యం కోసం ఖర్చు పెడుతున్నారని గుర్తు చేశారు. బహుజన రైతు కూలీల సమైక్య అధ్యక్షులు శివాడి గోవిందు మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రైవేటు ఆసుపత్రులకు ఇచ్చే రాయితీలు ప్రభుత్వ ఆసుపత్రులకు ఇస్తే ప్రజలకు నికార్సయిన వైద్యం అందుతుందన్నారు. కొన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రారంభం నుండి ఇప్పటివరకు విద్యుత్ సరఫరా లేని సందర్భంలో జనరేటర్ అమర్చినా పనిచేయలేని దుస్థితిలో ఉందన్నారు. సాంబశివ, గుర్రం సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు లేవని గ్రహించిన కూలి నాలి చేసుకునే గ్రామీణ ప్రజలు ఆర్ఎంపి ,పి.ఎం.పి డాక్టర్ల వద్దకెళ్లి నాణ్యతలేని వైద్యం చేసుకుని అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని, అటువంటి వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** వ్యాధి వచ్చిన తరువాత నివారించుకోవడం కంటే వ్యాధి రాకుండా ముందుగానే జాగ్రత్త పడడం మేలు అన్న నానుడి ప్రకారం శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలోని శ్రీ బాలాజి ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజి సంస్థ తగిన చర్యలు చేపడుతోంది. క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలో గుర్తించి పూర్తిగా నయం చేసేందుకు వీలుగా రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహిస్తోందిని స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్. ఆర్. వి కుమార్ గారు తెలియచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారు 2024, ఫిబ్రవరి 4న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి పాదాల చెంత తిరుపతి జిల్లాలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లా వ్యాప్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. క్యాన్సర్ హెచ్చరిక సంకేతాలను తెలుసుకోవడం, ప్రారంభ దశలోనే గుర్తించి నివారించడం అనే లక్ష్యంతో శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ సంస్థ పనిచేస్తోంది. తిరుపతి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలపై సంస్థ ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది. జిల్లాలో మొత్తం 85 పిహెచ్‌సిలు ఉండగా, ఇప్పటి వరకు 22 పిహెచ్‌సిల పరిధిలో 200కు పైగా వైద్య శిబిరాలు నిర్వహించింది. ఆరు నెలల వ్యవధిలో జిల్లాలో టార్గెట్ గా ఉన్న 22 శాతం జనాభాలో దాదాపు 12 శాతం మందిని క్యాన్సర్ సర్వే చేయడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు హాట్‌స్పాట్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి నెలా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపుల షెడ్యూల్‌ను రూపొందిస్తున్నారు. 15 రోజులు ముందుగానే షెడ్యూల్‌ను సంబంధిత పిహెచ్‌సిల వైద్యాధికారులకు పంపుతారు. అక్కడి వైద్యాధికారులు తమ పిహెచ్‌సి పరిధిలోని ఎంఎల్‌హెచ్‌పిలకు, ఏఎన్ఎంలకు షెడ్యూల్‌ను అందించి విలేజ్ హెల్త్ క్లినిక్‌ల పరిధిలో క్యాన్సర్ సర్వే నిర్వహిస్తారు. అదేవిధంగా పలు మాధ్యమాల ద్వారా ఆయా సచివాలయాల పరిధిలో జరిగే క్యాంపులకు సంబంధించి ప్రజలందరికీ తెలిసేలా ప్రచారం చేయడం జరుగుతుంది. క్యాంపుల్లో వ్యాధికి సంబంధించిన అనుమానితులను గుర్తిస్తే వారికి సకాలంలో సరైన వైద్యం అందించేందుకు స్విమ్స్ పలు చర్యలు చేపడుతోంది. క్యాన్సర్ అనుమానితులకు ఎలాంటి ప్రభుత్వ, ప్రయివేటు ఇన్సూరెన్స్ లేనిపక్షంలో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ స్కీమ్, డైరెక్టర్ ఫ్రీ బిల్ పద్ధతుల ద్వారా ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకునే అవకాశాన్ని స్విమ్స్ కల్పిస్తోంది. మహిళలు, పురుషులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలిన కోరడమైనది.




## శ్రీవాణి నిధులతో తిరుపతి మధ్యతరగతి ప్రజలకు కళ్యాణ మండపాలను నిర్మించాలి

- వైసిపి పాలనలో దోచేసిన అవినీతిపరులకు జైలు తప్పదు..

- జనసేన నేత కిరణ్ రాయల్..

**తిరుపతిబ్యూరో మేజర్‌న్యూస్:** టీటీడీ, శ్రీవాణి ట్రస్ట్ నిధులను గత వైసిపి పాలనలో దేవాలయాలు నిర్మించామన్న ముసుగులో శ్రీవారి సొమ్మును దోచేశారని.. వారందరికి జైలుశిక్ష తప్పదని.. జనసేన పార్టీ తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్ బుధవారం మీడియ సమావేశం లో అన్నారు.. తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్న ప్రాంతంలో ఎక్కడ పెళ్లి చేసినా పవిత్రత ఉంటుందన్న నమ్మకంతో, హొటల్స్, రిసార్ట్స్ లలో లక్షలు పోసి పెళ్ళిళ్ళు చేసుకుంటున్నారన్నారు. టీటీడీ శ్రీ వాణి ట్రస్ట్ నిధులతో తిరుపతిలో కళ్యాణ మండపాలు నిర్మిస్తే మధ్యతరగతి కుటుంబాల వారు అప్పుల పాలు కాకుండా పెళ్లిళ్లు చేసుకుంటారని తెలియజేశారు. తిరుపతిలో ఎన్ని మ్యారేజ్ హాల్స్ ఉన్నా తక్కువేనని, దేశంలో అనేక చోట్ల టిటిడి కళ్యాణ మండపాలు ఉన్నాయని.. వాటిని కూడా ఆధునీకరణ చేయాలని కోరారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకెళ్తామన్నారు. టిటిడి కి సంబంధించి అనేక స్థలాలు ఉన్నాయని, వాటిలో కళ్యాణ మండపాలను నిర్మించాలని అదేవిధంగా టిటిడి ఆస్తులను కూడా సంరక్షించాలని కిరణ్ రాయల్ కోరారు. ఈ మీడియా సమావేశంలో హేమ కుమార్ సుమన్ బాబు కిషోర్ శ్రీనివాసులు ఆది సుమంత్ బాలు రాజేంద్ర లోకేష్ భాను సుధ తదితరులు పాల్గొన్నారు

### శ్రీకాళహస్తి కైలాసగిరి ప్రాంతం రూ.2 కోట్లతో

## ఆహ్లాదకరమైన నగర వనం అభివృద్ధి

- శ్రీకాళహస్తి ఫారెస్ట్ అధికారి లోకేష్

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తికి రెండు కోట్ల రూపాయలతో నగర వనం పథకం కింద కైలాసగిరి నగరవనం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు శ్రీకాళహస్తి అటవీ శాఖ అధికారి లోకేష్ తెలిపారు. వారాంతపు రోజుల్లో పట్టణ ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేలా రామాపురం రిజర్వాయర్ సమీపంలో రిజర్వ్ ఫారెస్ట్ లో నగరవనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 50 హెక్టార్లో పచ్చదనం పెంపుతో పాటు సహసోపేతమైన క్రీడలు, మానిసికొల్లాసం కలిగించే వాతావరణాన్ని నగరవరంలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. శ్రీకాళహస్తి పట్టణ వాసులకు ప్రకృతి ఒడిలో సేద తీరుతూ ఆహ్లాదకరంగా ఆనంద ఉత్సాహంతో గడిపేలా నగరవనం అందుబాటులోకి రానున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగర వనాల ను ఏర్పాటు చేస్తూ పచ్చదనం పెంపొందించడంతోపాటు ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేలా ప్రకృతి రమణీయతను ఆస్వాదించేలా చేయాలన్న సంకల్పంతో నగర వనాల పెంపొందించే పథకాన్ని తీసుకొచ్చారు. నగర వనం పథకం కింద శ్రీకాళహస్తి పట్టణానికి రెండు కోట్ల



రూపాయలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులు తో శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలోని కైలాసగిరి కొండల్లో ఉన్న రామాపురం రిజర్వాయర్ సమీపంలోని రిజర్వ్ ఫారెస్ట్ లో కైలాసగిరి నగర వనం పేరిట 50 హెక్టార్ లో పచ్చదనం పెంపు కార్యక్రమాన్ని చేపడుతున్నారు. కైలాసగిరి కొండల్లో రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో చెట్లు లేని డ్రైలాండ్ గుర్తించి అక్కడ పచ్చదనం పెంపు కార్యక్రమాన్ని చేపడుతున్నారు. 50 హెక్టార్ల లో ఓవైపు పచ్చదనాన్ని పెంపొందిస్తూ మరోవైపు ప్రకృతి రమణీయతకు అద్దం పట్టే విధంగా వివిధ రకాల ఆహ్లాదకర వాతావరణాన్ని కలిగిస్తూ వాకింగ్ ట్రాక్, వ్యాయామం తదితర సౌకర్యాలు కల్పిస్తారు. అలాగే రామాపురం రిజర్వాయర్ నుంచి రిజర్వ్ ఫారెస్ట్ వరకు బోట్ క్లబ్, రోప్ వే వంటి ఆహ్లాదకర మానసిక ఉల్లాసాన్ని కలిగించే వాటిని తీసుకొచ్చే ప్రతిపాదనలు చేస్తున్నారు. కొండపైకి ట్రెక్కింగ్ చేసే సాహసోపేతమైన క్రీడను కూడా అందుబాటులోకి తెచ్చేందుకు ప్రతిపాదించారు. పట్టణ వాసులు వారాంతాల్లో వెళ్లి ఆహ్లాదకరంగా గడుపుతూ మానిసిక ఉల్లాసం పొందేలా ప్రకృతి ఒడిలో సేద తీరేలా నగర వనంను తీర్చిదిద్దే ప్రణాళిక అమలు చేస్తున్నట్లు అటవీ శాఖ అధికారి లోకేష్ తెలిపారు. ఈ పథకాన్ని దశలవారీగా అమలు చేస్తూ సౌకర్యాలు కల్పించే ప్రతిపాదనలుకు ప్రభుత్వం ఆమోదం లభించిందని త్వరలోనే పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

## శ్రీ పాండురంగ స్వామి ఆలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట లో వెలసి ఉన్న శ్రీ రుక్మిణి సమేత పాండురంగ స్వామి ఆలయం లో మూడు రోజుల పాటు శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామి వారికి ప్రత్యేక అలంకారాలు చేసి పూజలు నిర్వహించారు,మంగళవారం సాయంత్రం రుక్మిణి కళ్యాణంను అంగరంగ వైభవముగా నిర్వహించారు, అలాగే బుధవారం స్వామి వారి గ్రామోత్సవం కూడా పుర విధుల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దంపతులు చేతులు మీదుగా అన్నప్రసాదాలు పంపిణి చేశారు. ముందుగా ఎమ్మెల్యే, ఆమె భర్త పార్థసారధి పాండురంగ స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, కార్యదర్శి కిషోర్. బీసీ సెల్ అధ్యక్షుడు చిట్టేటి పెరుమాళ్ , టీడీపీ నేతలు పోలూరు శ్రీనివాసులు, అలవల శ్రీనివాసులు, బందారు ఆంజనేయులు,వాకిచెర్ల రమేష్, ఆలయ కమిటీ అధ్యక్షుడు మదరపాక



బాలసుబ్రమణ్యం, అన్నప్రసాదాలు దాత పోలూరు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం

## హుండీల ఆదాయం లెక్కింపు

శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ : శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మ వార్ల పరివార దేవతలు హుండీలు బుధవారం లెక్కింపు కార్యనిర్వహణ అధికారి ఎస్ వి ఎస్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో జరిగింది. హుండీలు ద్వారా వచ్చిన నగదు వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. నగదు ఒక కోటి 97 లక్షల రూపాయలు 72 వేల రూపాయల.140 రూపాయలు. 1,97,72,140. బంగారు 000.098.000. వెండి 605.100 గ్రాములు. విదేశీ నగదు 233 నంబర్లు. యూఎస్ఏ 112. మలేషియా 78. ఇతర కంట్రీస్ నోట్లు 21. ఉమెన్ 03. కెనడా 03. యూఏఈ 11. యూరో 03. ఇంగ్లాండ్ 02. ఈ నగదు మొత్తం 35 రోజులకు వివిధ ప్రాంతాలు నుండి వచ్చిన భక్తులు హుండీలు భక్తులు సమర్పించారు.

### రెవెన్యూ సమస్యల పరిష్కారంనకు

## అధిక ప్రాధాన్యత

- చిత్తూరు జాయింట్ కలెక్టర్ విద్యాధరి

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా జి.విద్యాధరి బుధవారం ఉదయం జెసి ఛాంబర్ నందు పదవీ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సచివాలయమునకు చేరుకున్న నూతన జిల్లా జాయింట్ కలెక్టర్‌కి డిఆర్ఓ బి. పుల్లయ్య, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్ స్వాగతం పలికారు.అనంతరం జేసీ చాంబర్‌లో కాణిపాకం దేవస్థానం వేద పండితుల ఆశీర్వాదంతో జిల్లా జాయింట్ కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించగా ఈ సందర్భంగా డిఆర్ఓ కలెక్టరేట్ ఏఓ, కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్ల సూపరింటెంట్లు సిబ్బంది,ఎల్ డి ఎం హరీష్, మెప్మా పిడి రాధమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి తదితరులు జిల్లా జాయింట్ కలెక్టర్ వారికి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ పనిచేయడం జరుగుతుందని తెలిపారు.



## అభిమాని ఈశ్వరయ్య కుటుంబాన్ని సత్కరించిన మెగాస్టార్ చిరంజీవి



**రామచంద్రాపురం, మేజర్ న్యూస్:** మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య అనే అభిమాని తిరుపతి నుంచి తిరుమల కొండ వరకు పొర్లు దండాలు పెట్టుకుంటూ వెళ్లి తన అభిమానాన్ని చాటుకున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ విషయం తెలియగానే చిరంజీవి, ఈశ్వరయ్య, ఆయన కుటుంబ సభ్యులను హైదరాబాద్‌లోని తన ఇంటికి ప్రత్యేకంగా పిలిపించుకుని మాట్లాడారు. వారిక కుటుంబానికి పట్టు బట్టలు పెట్టి సత్కరించటం విశేషం. ఈ సందర్భంగా ఈశ్వరయ్య కుటుంబానికి అండగా ఉంటానని మెగాస్టార్ హామీనిచ్చారు. సోమవారం రోజున చిరంజీవి అయ్యప్ప మాలను ధరించారు. ప్రతీ ఏడాది అయ్యప్ప మాలను ధరించే ఆయన ఈ ఏడాది కూడా మాలను ధరించారు. మాలధారణలోనూ ఈశ్వరయ్య కుటుంబంతో చిరంజీవి కలిసి మాట్లాడారు. సాధారణంగా చిరంజీవి తన హార్డ్ కోర్ అభిమానులకు ఎప్పుడూ అండగా నిలుస్తుంటారు. చాలా సందర్భాల్లో ఇది నిరూపణ అయ్యింది. ఇప్పుడు ఈశ్వరయ్య గురించి తెలియగానే మరోసారి మెగాస్టార్ ఆయన్ని ప్రత్యేకంగాకలుసుకున్నారు.గతంలో ఈశ్వరయ్య తిరుపతి నుంచి మెగాస్టార్ ఇంటి వరకు సైకిల్ యాత్రను నిర్వహించారు. అదే విధంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజుకు, జనసేన పార్టీ నెగ్గాలని ఇలా అనేక సార్లు పొర్లు దండాలు చేయటం విశేషం.

# ప్రధానమంత్రి పర్యటన వాయిదా!

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆంధ్రప్రదేశ్ పర్యటన వాయిదా పడినట్లు విశ్వసనీయసమాచారం. రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్, ఎస్‌పి క్రిస్ సిటి ఏర్పాటు కానున్న ప్రాంతంలో ఏర్పాట్లుపరిశీలించారు. దీంతో ఒక్కసారిగా ప్రధాని పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే మొదటి వారంలో ఉంటుదని భావించిన ప్రధాని పర్యటన సెప్టంబర్ మూడో వారంలో ఖారారు అయ్యే అవకాశం ఉన్నట్లు తెల్సింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ఆయన పర్యటన కోసం ప్రధానమంత్రి కార్యాలయం అధికారులతో సంప్రదింపులు చేస్తున్నట్లు తెల్సింది. మూడవసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి ఆంధ్రపదేశ్‌కు వస్తుండడం తెలుగుదేశం కూడ ఎన్‌డిఏలో ఉండడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. 2014-19లో కూడ భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీ తదనంతర పరిణామాల్లో రాష్ట్రంలో మార్పులుతో ప్రాజెక్ట్ అటకెక్కిన విషయం తెల్సిందే. పదిసంవత్సరాలుగా మరుగున పడి పోయిన పారిశ్రామిక నడవాకు శ్రీకారం చుట్టే పనులకు శంఖుస్థాపన కార్యక్రమం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం కూడ దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపెడుతోంది. పారిశ్రామిక నగరం ఏర్పాటుతో వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. దీంతో ప్రధాని పర్యటనతో రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ తదనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు.

## సంస్కృతవర్సిటీల్లో భవిష్యత్తు ప్రణాళికపై అధ్యాపకులతో చర్చ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో వైస్-చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో బుధవారం వివిధ అకాడమిక్ అధ్యాపకులతో భవిష్యత్తు ప్రణాళికలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 22, 23 తేదీలలో శ్రీలాల్ బహదూర్ శాస్త్రి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం నిర్వహించిన ఉత్కర్ష మహోత్సవంలో జరిగిన వికసిత భారత్ లక్ష్యసంపాదనకు విశ్వవిద్యాలయం చేయవలసిన కార్యాలను వివరించారు. ఈ ఉత్కర్ష మహోత్సవం కోసం విశ్వవిద్యాలయం దాదాపు 14 మంది సిబ్బంది ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. క్యాంపస్‌లో జరుగుతున్న క్లాస్ వర్క్ రీసెర్చ్ యాక్టివిటీస్‌పై వైస్-ఛాన్సలర్ తన అభిప్రాయాలను మరింత వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు గెస్ట్ ఫ్యాకల్టీని ఎంత వరకు ఎంగేజ్‌మెంట్ చేయాల్సిన అవసరం ఉందని, వారికి ఏ ఏ అంశాలపై క్లాస్ వర్క్ కేటాయించాలన్న విషయాలను ఆయన విభాగాధిపతులకు, అధ్యాపకులకు సూచించారు. విశేషంగా పరిశోధనలపై కృషిచేయాలని వివరించారు. విశ్వవిద్యాలయంలోని 24 అకడమిక్ విభాగాలు 6 ఉన్నత అభ్యాస కేంద్రాలను సందర్శించిన అకడమిక్ ఆడిట్ నిపుణుల బృందం ఒక నివేదికను ఉపకులపతికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాల అధ్యక్షులు, అధ్యాపకులు, అధికారులు హాజరై వి.సి సూచనలను అనుసరించి త్వరలోనే కార్యాచరణ నియమాలను సిద్ధం చేయనున్నారు.

# మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిపై చర్యలు తీసుకోండి

**- సీఎం చంద్రబాబుకు బిజెపి నేత కోలా ఆనంద్ వినతిపత్రం**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ముఖ్యంత్రి నారా చంద్రబాబు నాయుడుని శ్రీకాళహస్తి బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కలిశారు. ఈ సందర్భంగా గత వైయస్సార్ పార్టీ భూ దందా లపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీ శ్వరా స్వామీ దేవాలయంలో ప్రక్షాళన పేరుతో జరిగిన భారీ అవినీతిపై ఫిర్యాదు చేశారు. శ్రీకాళహస్తి వైఎస్‌ఆర్సీపీ మాజీ ఎమ్మెల్యే, వారి అనుచరులపై కఠిన చర్యలు తథ్యమని హామీఇవ్వడం జరిగింది. చట్టపరిధిలో అవసరమైతే కేంద్ర సంస్థలతో విచారణ చేపట్టి, కఠిన చర్యలు తప్పవని కోలా ఆనంద్‌కి హామీ ఇవ్వడం జరిగింది. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలసి గత వైఎస్‌ఆర్సీపీ మాజీ ఎమ్మెల్యే, వారి అనుచరుల భూదందాలు నియోజకవర్గ పరిధిలో దోపిడీల ద్వారా వేల కోట్లు దోచుకున్న వైనంపై ఈ నెల 19వ తేదిన లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసిన దానిపై మరోక సారి ముఖ్యమంత్రిని కలసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంకు సంబంధించి పలు ముఖ్య విషయాలను కోలా ఆనంద్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా వాటి సత్వర పరిష్కారమునకు నారా చంద్రబాబు నాయుడు సంపూర్ణ హామీ ఇవ్వడం జరిగింది. గత వైఎస్‌ఆర్సీపీ ప్రభుత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వారి అనుచరులు నియోజకవర్గంలో అక్రమంగా వేలాది ఎకరాల భూములని స్వాహా చేసి, వేలకోట్లు అక్రమంగా సంపాదించి పేద ప్రజల ఆస్తులను సొమ్ము చేసుకున్నారు. శ్రీకాళహస్తి దేవస్థానంలో అవినీతి వివాదాస్పద అధికారులతో పరిపాలన కొనసాగించి నిజాయితీగా పనిచేసే అధికారులను, ఉద్యోగస్తులను భయభ్రాంతులకు గురి చేసి వారి విధులను సైతం సక్రమంగా నిర్వహించనీకుండా ఆలయ పవిత్రతను, ప్రతిష్టను, పాలనను పూర్తిగా నాశనం చేసి, వాయులింగేశ్వరుణి సొమ్మును, ఆస్తులను అనేక మార్గాలలో గత వైఎస్‌ఆర్సీపీ నేతలు స్వాహా చేయడం జరిగిందని ముఖ్యమంత్రికి వివరించారు. బిజెపి - జనసేన - టీడీపీ పార్టీల నాయకులపై సామాన్య ప్రజలను సైతం వదలకుండా గత సైకో ప్రభుత్వం వారు అక్రమ కేసులు బనాయించి వారిని మానసిక ఇబ్బందులుకు గురిచేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలో గల రాజీవ్ నగర్ కాలనీలో వేలాది ఇళ్ల పట్టాలు స్వాహాతో భారీ కుంభకోణం జరిగిందని కోలా ఆనంద్ తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఈ భూ బకాసురుల అవినీతిపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని శ్రీకాళహస్తి పుణ్య క్షేత్రాన్ని ప్రక్షాళన పేరుతో వందల కోట్లు దోచుకున్న వైనం గురించి తెలియజేస్తూ ఈ భారీ అవినీతిపై దర్యాప్తు చేయవలసినసిదిగా నారా చంద్రబాబు నాయుడుని కోరడమైనది. విషయాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి త్వరలో వీటిపై సమగ్ర విచారణ జరిపి ప్రజలను ఇబ్బంది పెట్టి, దేవుని సొమ్ముని స్వాహా చేసి, చట్టాన్ని ఉల్లంగించిన వారు ఎవ్వరైనా సరే చర్యలు తప్పవని నియోజకవర్గ ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తానని, అవినీతి అక్రమాలతో పేరుకు పోయిన పవిత్ర శ్రీకాళహస్తి ఆలయాన్ని పూర్తి ప్రక్షాళనకు కార్యాచరణ జరుగుతుందని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలతో విచారణ జరిపిస్తామని చంద్రబాబు నాయుడు తెలిపారు.

# తవ్వే కొద్ది బయటపడుతున్న కాశీవిశ్వేశ్వరస్వామి మాన్యం ఆక్రమణలు!

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలం లోని గోసల కురప్పల్లి లో వెలసిన శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామివారి మాన్యం భూములు ఆక్రమణకు గురైనట్లు గతం లో పత్రికల్లో వార్తాకథనాలు వచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ మద్య స్వామి వారి భూములు వ్యవసాయంకు దేవాదాయ శాఖ లీజుకు ఇవ్వాలని బహిరంగ వేలం పాటనిర్వహించాలని ప్రయత్నిస్తే గ్రామస్తులు ఆక్రమణ భూములను ఆక్రమణ తొలగించిన తర్వాతనే వేలం పాటనిర్వహించాలని అడ్డుకోవడం జరిగింది. ఈ నేపత్యం లో ఆదివారం గ్రామస్తులులైన మహేష్,దాన్ రాజ్,వంకర మోహన్,నాగరాజు ఆద్వర్యంలో గ్రామస్తులు,గ్రూపు ఆఫ్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి కమలాకర్,టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, హరిప్రసాద్ లు కలసి స్వామి వారి మాన్యం భూమి సర్వేనెంబర్ 156/4 నందుగల 11 ఎకరాల తరి భూమిలో గల ఆక్రమణలను తొలగించడం ప్రారంభించారు. ఐతే కొంత భూమి కోర్టు పరిధి లో ఉంది కాబట్టి దాని యదాస్థితిగా వదిలేసి మిగతా ఆక్రమణలను తొలగింస్తుండగా మద్యాహ్న సమయం లో విష్ణు,నాగరాజ అనువారు





వచ్చి జేసిబికి అడ్డువచ్చి ఆక్షేపణ చేయడం జరిగింది. అప్పుడు గ్రామస్తులు అంతా గుమికూడి గందరగోళం చేశారు. అప్పుడు స్థానిక పోలీసులు ఇరుపక్షాలకు సర్దిచెప్పి,దేవాదాయ భూముల ఆక్రమణకు ఎవరూ అడ్డురాకూడదని,మీకు ఏమైనా పత్రాలు ఉంటే కోర్టుద్వారా నోటీసులు పంపాలని,అలాకాదని అతిక్రమిస్తే చట్టరిత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది. జేసిబి సహాయం తో ఆక్రమణలను, అందులో గల వృక్షాలను,బంకులను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రూపు ఆఫ్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధి కారి కమలాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామస్తులు దేవాదాయ భూముల ఆక్రమణ తొలగింపులో ప్రతిఒక్కరూ సహాయ సహాకారాలు అందించారని, ఇలానే సహాయ సహాకారాలు అందిస్తే చౌడేపల్లి మండలం లో గల దేవాదాయ భూముల ఆక్రమణలను పూర్తిగా తొలగించి దేవాదాయ భూములను దేవస్థానం వారు స్వాధీన పరుచుకుంటామని, ఆక్రమణలను పూర్తిగా తొలగిస్తామని ఆయన అన్నారు.

## దొంగ తనాలను అరికట్టడానికి సీసీ కెమెరాలు వాడండి

**- రూరల్ సిఐ మల్లేష్ యాదవ్**



**శాంతిపురం, మేజర్ న్యూస్:** ప్రతి కుటుంబం వారి గృహాలలో మరియు దుకాణాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలను అరికట్టవచ్చని కుప్పం రూరల్ సీఐ మల్లేష్ యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ అవుట్ పోస్ట్ లో ఆయన విలేకరులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రామకుప్పం మండలం చెల్లిగానిపల్లి లో, మరి కొన్ని ప్రాంతాల్లో చోటు చేసుకున్న దోపిడీలను దృష్టిలో పెట్టుకుని నేరాలను అరికట్టడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా శివారు ప్రాంతాల్లో ఇల్లు వుండి బయటి ప్రాంతాలకు వెళ్లే కుటుంబాలు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఇందుకు స్థానిక రాళ్ళబూదుగూరు పోలీసు స్టేషన్ లో సమాచారం అందించి ఎస్సై ఫోన్ నెంబర్ కు తమ మొబైల్ నుండి వాట్సాప్ లొకేషన్ షేర్ చేయాలన్నారు. అలాగే వారి వారి ఇళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడానికి స్తోమత లేని వారికి వారి కుటుంబం బయటకు వెళ్లే సందర్భంలో సమాచారం అందిస్తే పోలీసులే సీసీ కెమెరాలు వారి ఇంటిలో అమర్చడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు రాత్రిపూట పోలీసు పహారా పటిష్టంగా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజ్, దేవాలయాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని బంగారు నగల దుకాణాలు, ఇతర వ్యాపారస్తులతో సమావేశమై ప్రతి దుకాణానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాళ్ళబూదుగూరు ఎస్సై నరేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కోనపల్లిలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారం చూపిన ఎంపీ దగ్గుమళ్లకు కృతజ్ఞతలు

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గం, యాద మరి మండలం, కోనపల్లి గ్రామంలో గత కొన్ని నెలలుగా నెలకొన్న నీటి సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు . బుధవారం ఆయన యాదమర్రి మండలంలోని కోనాపల్లిలో పర్యటించారు. ఈ నేపథ్యంలోనే ఆ గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు పడుతున్న తాగునీటి కష్టాలను, తెలుగుదేశం పార్టీ నేత సౌందర్య రాజ్, స్థానిక ప్రజలతో కలిసి ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సానుకూలంగా స్పందించిన ప్రసాద రావు తాగునీరు కోసం ప్రజలెవ్వరూ ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, సౌందర్య రాజ్ నేతృత్వంలో నీటి ఎద్దడి నివారణకు తక్షణం చర్యలు చేపడతామని ఆ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చారు. చిత్తూరు ఎంపీ ప్రసాద రావు తక్షణం స్పందించి, తాగునీటి సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపినందుకు టిడిపి నేత సౌందర్య రాజ్, కోనాపల్లి ప్రజలు ఎంపీకి కృతజ్ఞతలు తెలియజేశారు.



## టీటీడీకి ఆటో క్లినిక్ వాహనం విరాళం



**తిరుమల, మేజర్ న్యూస్:** చెన్నైకి చెందిన ట్రేటికో ఇంజనీరింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ కార్తీక్ టీటీడీకి చెందిన లారీ చేసేస్ కు రూ.8 లక్షల విలువగల బాడి ఫిట్ చేసి బుధవారం ఉదయం తిరుమల శ్రీవారికి విరాళంగా అందించారు. ఈ మేరకు లారీ రికార్డులను తిరుమలలోని శ్రీవారి ఆలయం చెంత టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి అందించారు. ముందుగా వాహనానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ రవాణా విభాగం జిఎం శేషారెడ్డి, తిరుమల డిఐ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర హెూమ్‌శాఖ మంత్రిని కలిసిన

## జిల్లా జనసేన కార్యదర్శి పూల చైతన్య



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర హెూమ్ మినిస్టర్ వంగలపూడి అనితను కలసి రాష్ట్రంలో మహిళలకు భద్రత కల్పించాలని కోరుతూ చిత్తూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పూల చైతన్య మోహన్ నాయుడు వినతి పత్రాన్ని అందజేశారు. అందుకు ఆమెసానుకూలంగా స్పందించారు. ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** పెళ్లకూరు గ్రామంలో ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి వారి ఆలయ 11వ వార్షికోత్సవ వేడుకలు పెళ్లకూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చెన్నకేశవ స్వామి వారిని పూలమాలతో అంగరంగ వైభవంగా అలంకరించి స్వామి వారికి ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన స్థానికులు హృషి కేశవ రావు వారి సతీమణి ఇద్దరు కలిసి స్వామి వారికి పలు వస్త్రాలు సమర్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందుకుని కృపా కటాక్షములు పొందుకున్నారు. అదేవిదంగా గ్రామస్తులు అందరూ కలిసి భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరు డిఎస్పీగా ప్రభాకర్



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు సబ్ డివిజన్ డిఎస్పీగా డేగల ప్రభాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఏపీ రాష్ట్రంలో జరిగిన సాధారణ డీఎస్పీల బదిలీలలో భాగంగా రాజమండ్రి ఎస్బిఐలో డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న డీఎస్పీ డేగల ప్రభాకర్ పలమనేరు సబ్ డివిజన్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**- ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ**



**దొరవారిసత్రం, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం పై త్రాగునీటి సమస్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపిపి దువ్వూరు సుజాతమ్మ అన్నారు, ఆమె బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రానున్నది వర్షాకాలం గ్రామాలలో పారిశుధ్యం పై త్రాగునీటి సమస్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం మండలంలోని పలు శాఖ అధికారులు వారి వారి శాఖలపై వారు చేసిన అభివృద్ధి పనుల గురించి తెలియజేశారు, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, మొదలగు శాఖ అధికారులు వారు చేసిన పనులు గురించి మాట్లాడటం జరిగింది, అంతేకాకుండా గ్రామాలలో సీజన్ వ్యాధులపై అవగాహన కలిగించి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దువ్వూరు గోపాల్ రెడ్డి, జడ్పిటిసి రమేష్ తాసిల్దార్ శైల కుమారి, సిడిపిఓ శారదాంబా పలు శాఖ అధికారులు పాల్గొనడం జరిగింది.

## వీరికి బదిలీలు ప్రస్తుతం లేవు

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్:** ప్రస్తుతం జరుగుతున్న గ్రామా వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలలో ప్రజలకు ప్రస్తుతం జరుగుతున్న పనుల నుంచి ఇబ్బంది కలగకుండ కొందరిని బదిలీల నుండి మినహాయించడం జరిగినది. మినహాయింపబడిన ఉద్యోగులు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్, విలేజ్ సెరికల్చర్ అసిస్టెంట్ పశు సంవర్ధక సహాయకుడు, విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్‌లు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు కల్పించాలి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వాసుపత్రిలో మౌలిక వసతులు కల్పించాలని జాతీయ మానవ హక్కులు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా నాయకులు డి.వి మునిరత్నం, పార్థసారథి మణి డిమాండ్ చేశారు. అందులో భాగంగా బుధవారం పలమనేరు పట్టణంలో మానవ హక్కుల కార్యాలయం నందు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఈ విషయంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతులు లేని కారణంగా ప్రజలు ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్ల వద్దకు వెళ్లి చికిత్స చేసుకోవడం వలన వారి ప్రాణాలకు రక్షణ లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యం పై ప్రజలకు నమ్మకం లేకుండా పోవడం వలన కార్పొరేట్ ఆసుపత్రుల వద్దకు వెళ్లి వేలాది రూపాయలు అప్పులు చేసి ఖర్చు పెడుతున్నారని గుర్తు చేశారు. అనంతరం బహుజన రైతు కూలీల సమైక్య అధ్యక్షులు శివాడి గోవింద్ మాట్లాడుతూ... ప్రభుత్వాలు ప్రైవేటు ఆసుపత్రులకు ఇచ్చే రాయితీలు ప్రభుత్వ ఆసుపత్రులకు ఖర్చు చేస్తే ప్రజలకు నిజమైన మెరుగైన వైద్యం అందుతుందని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేశారేగాని అందులో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రారంభం నుండి ఇప్పటివరకు విద్యుత్ సరఫరా లేని సందర్భంలో జనరేటర్ అమర్చినా పనిచేయలేని దుస్థితిలో ఉందన్నారు. అనంతరం సాంబశివ గుర్రంసుబ్రమణ్యం మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు లేవని గ్రహించిన కూలినాలి చేసుకునే గ్రామీణ ప్రజలు ఆర్ఎంపి, పి.ఎం.పి డాక్టర్ల వద్దకెళ్లి నాణ్యతలేని వైద్యం చేసుకుని అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని అటువంటి వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. పిఎంపీ వైద్యులు అందించిన చికిత్స వలన నల్లగుట్లపల్లిలో ఒక నిండు ప్రాణం గాలిలో కలిసిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వైభవంగా కృష్ణ స్వామి ఆలయంలో అష్టబంధన మహా సంప్రోక్షణ

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్ :** సూళ్లూరుపేట పేట మున్సిపల్ పరిదిలోని మన్నారుపోలూరులో వెలసి ఉన్న శ్రీ సత్య జాంబవతి



సమేత అలఘు మల్లారి కృష్ణ స్వామి ఆలయం లో నాలుగు రోజుల పాటు అష్టబంధన మహా సంప్రోక్షణ వేడుకలను అంగరంగ వైభవముగా నిర్వహించారు, ఈ వేడుకల్లో భాగంగా బుధవారం తిరుమల తిరుపతి దేవస్థానం వారి అద్వర్యంలో టీటీడీ కి చెందిన వేదపండితులు యాగశాలలో హెూమాలు వేసి కలిశా పూజలు చేసి కలిశాలలోని పవిత్ర జలాలతో ఆలయం గోపురాలపై ఉన్న కలిశాలకు అభిషేకం చేసి మహా సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు, పెద్ద సంఖ్యలో భక్తులు మహా సంప్రోక్షణ కార్యక్రమాన్ని కనులారా వీక్షించి సంప్రోక్షణ జలాలను తలపై చెల్లించుకొని అనంతరం తీర్థప్రసాదాలు సేవించారు, టీటీడీ డిప్యూటీ దేవేంద్ర బాబుతో పాటు పలువురు టీటీడీ అధికారులు ఈ సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలుగు భాషా పరిరక్షణకు నడుం బిగించాలి




**పలమనేరు, మేజర్‌న్యూస్:** తెలుగు భాషా పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైందని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి. తులసి నాదం నాయుడు అన్నారు. బుధవారం కళామందిరంలో ముందస్తుగా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాల స్థాయిలో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని తెలుగు మాధ్యమంలో చదువుకున్నవారికిప్రభుత్వ ఉద్యోగాలలోప్రాధాన్యత కల్పించాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులన్నీతెలుగులో ఉండేలా చూడాలన్నారు. పలమనేరు మండల విద్యాశాఖ అధికారిబాల సుందరం మాట్లాడుతూ... తెలుగు భాషలోని మాధుర్యాన్ని గ్రహిస్తే దాని గొప్పతనంఅర్థమవుతుందన్నారు. ఈ సందర్భంగా భాషా సేవ చేస్తున్న కొంతమందికి పురస్కారాలు అందించడంతో బాటు జాతీయస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పద్యాల పోటీలలో ప్రతిభ కనబరచిన 50 మంది విద్యార్థులకు జ్ఞాపికలో ప్రశంస పత్రాలు పుస్తక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప, మాధవరెడ్డి, ఆనందబాబు, వెంకటేశు, శ్రీపురం సీతారామయ్య, చంద్రశేఖరయ్య, చైతన్య, హేమాద్రి, తిమ్మప్ప నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## నెలవలను కలిసిన తెదేపా నేతలు

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపి ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం ను పెళ్లకూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎస్.సి.సెల్ అధ్యక్షులు కన్నలి వాసు ఆధ్వర్యంలో నాయుడుపేట లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా పెళ్లకూరు క్షేత్ర సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న సాలి సంపూర్ణమ్మ నియోజకవర్గ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు ఉన్నారు.

## సర్కిల్ ఇన్స్పెక్టర్ కలసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పుంగనూరు రూలర్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా విచ్చేసిన రాంభూపాల్ ను చౌడేపల్లి మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యం.ఆర్.పి.యస్ మండలాధ్యక్షులు అందలపల్లి ఆంజప్ప, ఉపాధ్యక్షులు మల్లురి హరిబాబు, యం.యస్.పి అధ్యక్షులు బాజిగం హరిబాబు, ఉపాధ్యక్షులు పగడాల గోవిందు, నాయకులు యస్.రెడ్డెప్ప, లోకేష్, బుడ్డన్న, శేఖర, సుబ్రమణ్యం, గణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రవేటు క్లీనిక్‌ను సందర్శించిన వైద్యాధికారి

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలం లోని ఏ.కొత్తకోట గ్రామం లో ఆర్.యం.పి ఆసుపత్రిని సందర్శించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.ప్రవీణ్.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత రెండురోజుల క్రితం పలమనేరులో ఒక ప్రవేట్ క్లీనిక్ లో వైద్యం వికటించి యువతి చని పోయిన సంగతి తెలిసినదే.ఈ నేపత్యం లో మండలం లోగల ప్రవేటు ఆసుపత్రులను వైద్యాధికారులు సందర్శించాలని జిల్లా అధికారుల నుండి వచ్చిన ఆదేశాల ప్రకారం ప్రవేటు ఆర్.యం.పి,పి.యం.పి డాక్టర్లు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని,అట్లు కాదని ఎవరైనా అతిక్రమించి వైద్యం చేస్తే చట్టరిత్యా తగు చర్యలుంటాయని డాక్టర్ ప్రవీణ్ హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సిబ్బంది స్టాఫ్ నర్సులు, సూపర్ వైజర్లు, యం.యల్.హెచ్.పి లు,ఏ.యన్.యం.లు,ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.



## జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు సిఆర్ రాజన్‌కు సన్మానం

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు సి ఆర్ రాజన్ ఆయనను మండల నాయకులు ఘనంగా సన్మానించారు. తలారి మని కృష్ణ ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎస్సీ సెల్ మాజీ కార్య నిర్వహక కార్యదర్శి గోవిందరాజులు సన్మానించారు.

## గోవిందస్వామికి అభినందనలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** చిత్తూరు ప్రెస్ క్లబ్‌లో బుధవారం జరిగిన ఏపీడబ్ల్యూజే ఎన్నికల్లో వెదురు కుప్పం విశాలాంధ్ర సీనియర్ జర్నలిస్ట్ గోవిందస్వామి కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గోవిందస్వామి ఎన్నిక పట్ల వెదురుకుప్పం సీనియర్ జర్నలిస్టులు పన్నూరు రవి, పుల్లూరు రఘునాథరెడ్డిలు అభినందనలు తెలిపి సన్మానించి సత్కరించారు. అనంతరం గోవిందస్వామి మాట్లాడుతూ జిల్లాలోని పాత్రికేయుల సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తానని, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు.

## భూగర్భ జలాల పెంపే ప్రధాన ఉద్దేశంగా ఉపాధి హామి పనులు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శాంతీపురం మండలం లోని అబకలదొడ్డి గ్రామ పంచాయతీ మరియు తుమ్మిశి గ్రామ పంచాయతీల నందు జరుగుతున్న పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మట్లాడుతూ వలసల నివారణకు, భూగర్భ జలాల పెంపు ప్రధాన ఉద్దేశంగా ఉపాధి హామి పనులు చేపట్టబడుతున్నామని తెలియజేసినారు. ప్రస్తుత మండలంలో భుగర్భజలాల పెంపునకు జరుగు పనులలో సుమారు 1734 మంది పని చేయుచున్నారు. మరియు అన్ని పనులతో కలిపి 2429 మంది పని చేయుచున్నారు. ఉపాధి హామి పనులతో ఎటువంటి అవకతవకలు జరుగుకూడదని, పనులు కావాల్సిన వారికి రూ,,6.95 కోట్లు విలువైన పనులు అందుబాటులో వున్నాయని తెలిపినారు. ఫీల్డ్ స్థాయి సిబ్బంది పనులు సకాలంలో కల్పించకపోయిన తన దృష్టికి తీసుకురావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏపీఆర్ కుమార్ తెలిపారు.



## ఏటీఎంలో రూ.30వేలు చోరీ

**చౌడేపల్లి మేజర్ న్యూస్:** పట్టణం లోని కెనరా బ్యాంకు ఏ.టి.యం దగ్గర డబ్బులు విత్ డ్రా చేయడానికి సోమల మండలం ఇరికి పెంటకు చెందిన చెంగమ్మ తన భర్త ధనశేఖర్ ఏ.టి.యం కార్డుతో ఈనెల 22 మద్యాహ్నం 12.20 నిమిషాలకు వచ్చింది. ఆమె డబ్బులు తీయడం లో ఇబ్బందులు పడుతుంటే నేను తీయిస్తానని ఏ.టి.యమ్ కార్డు తీసుకున్న అపరచిత వ్యక్తి, కార్డు ఏ.టి.యమ్.మిషన్ లో పెట్టి బ్యాలెన్స్ చెక్ చేయమని,పిన్ ఎంటర్ చేయమని చెప్పాడు.బ్యాలెన్స్ చూపిన తర్వాత కార్డు బయటకు తీసి తన వద్దగల రాజేష్ కాంచిపురం అనే కార్డు ఆవిడ చేతిలో పెట్టి అక్కడి నుండి బస్టాండ్ వైపుకు వచ్చి బస్టాండ్ వద్ద గల నెంబర్ వన్ ఏ.టి.యం లో డబ్బులు డ్రా చేయడానికి ప్రయత్నం చేశాడు.అక్కడ డబ్బులు రాకపోవడం తో సోమల వైపు వెళ్ళిన ఆగంతకుడు సోమల యూనియన్ బ్యాంకు ఏ.టి.యం. నందు అదేరోజు మద్యాహ్నం 12.39 గంటలకు ఒకసారి 20,000 ,మరో సారి 5000 నగదు డ్రా చేశాడు.తర్వాత సోమల సాయి పెట్రోల్ బంకులో వందరూపాయలకు పెట్రోల్ పట్టించుకుని 4600 డ్రా చేసి క్యాష్ తీసుకుని,తిరుపతి వైపు వెళ్ళి పోయాడు.అప్పటి నుండి ఆ కార్డు తమది కాదని తెలుసుకోవడానికి బాదితులకు ఆరురోజులు సమయం పట్టింది.బుదవారం చౌడేపల్లి పోలీసులకు పిర్యాదు చేసినట్లు బాదితులు చెంగమ్మ,ధనశేఖర్ తెల్పారు.ఆగంతకుడ ఇచ్చిన కార్డు వివరాలు రాజేష్ అని అకౌంట్ నెంబర్ 18401010006647తమిళనాడు కాంచిపురం బ్రాంచ్ అని తెలిసింది.పోలీసులు సి.సి పుటేజిలు పరిశీలిస్తున్నారు.

# భూ సమస్య పరిష్కరించి న్యాయం చేయండి

**తిరుపతి ప్రెస్ క్లబ్ మేజర్ న్యూస్ :** ఏళ్ళ తరబడి తమ అనుభవంలో ఉన్న భూమిపై నకిలీ పత్రాలను సృష్టించి స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారని, దీనిపై సంబందిత అధికారులు విచారణ చేసి భూ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని భాదితుడు తిరుపతి రూరల్ మండలం అవిలాలకు చెందిన ఎం అశోక్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుదవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మా స్వాదీన అనుభవంలో ఉన్న అవిలాల గ్రామ లెక్క దాఖలా సర్వే నెంబర్ 491/1లో 4ఎ.55 సెంట్లు డీకెటి భూమిని సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. అయితే మా స్థలాన్ని గతంలో కోందరూ అనేక రూపాల్లో ఆక్రమించుకోవడానికి విఫల యత్నాలు చేసారని అప్పట్లో రెవిన్యూ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్ళి సద్దుమనిగిందన్నారు. ప్రస్తుతం తమ తండ్రీ రమణా రెడ్డి మరణించడంతో ఆయన పేరుపై ఉన్న భూమిని ప్రభుత్వ అధికారులను లోబరుచుకొని కిలారి రామచంద్ర నాయుడు తండ్రీ రాగప్ప నాయుడు ఢీకెటి భూమిని వారిపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని భూ పాస్ బుక్ పొందారన్నారు. తద్వారా తమ ఆధీనంలో ఉన్న భూమిలోకి ప్రవేశించి దౌర్జన్యాలతో అడ్డుకుంటున్నారన్నారు.




దీంతో న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించడంతో కోర్టు వారు జిల్లా కలెక్టర్ ఈ భూ సమస్యపై విచారణ జరపాలని ఆదేశించిదన్నారు. ఈ నేపధ్యంలో సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేసి మాకు న్యాయం చేయాలని కోరారు.

# జూనియర్ కళాశాల అధిక ఫీజులను అరికట్టాలి

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఉన్న జూనియర్ కళాశాల అక్రమ అధిక ఫీజులను అరికట్టాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్, ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం జూనియర్ కళాశాలల తనిఖీకి వచ్చిన రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ భారతి, అడ్మిన్ రాజేశ్వరిలకు వినతి పత్రం అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఉన్న జూనియర్ కళాశాలలో ఇంటర్ బోర్డు ఆదేశాలను పక్కనపెట్టి ఇష్టం వచ్చినట్లు ఫీజులు దందాను కొనసాగిస్తున్నాయని, ముఖ్యంగా చైతన్య, నారాయణ వంటి కార్పొరేట్ కళాశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అంతే కాకుండా జిల్లాలో కొన్ని జూనియర్ కళాశాలలు 32 ఒకచోట అనుమతులు ఉంటే మరొక చోట కళాశాల నిర్వహిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని వారు వాపోయారు. అంతేకాకుండా కొన్ని కళాశాలలో విద్యార్థులకు కనీసం మౌలిక వసతులు మరుగుదొడ్లు,త్రాగునీరు,ఆట స్థలం వంటివి లేకున్నా కూడా తల్లిదండ్రులను మభ్యపెడుతూ ఫీజులను వసూలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జె ఈ ఈ, నీట్ ఫౌండేషన్ల పేరుతో విద్యను వ్యాపారం చేస్తూ అరాచకాలకు పాల్పడుతున్నారని వారు దుయ్యబడ్డారు. ఇప్పటికైనా తిరుపతి జిల్లా వ్యాప్తంగా జూనియర్ కళాశాల ల అక్రమాలను ఆపకపోతే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపడతామని వారు హెచ్చరించారు.



## షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**కాలిపోయిన విలువైన దస్తావేజులు, సర్టిఫికెట్లు.**

**దొరవారి సత్రం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వేణుంభాకం రాజుపాలెం గ్రామంలో వంకా వెంకటేశ్వర్లు ఇంటిలో ఆదివారం రాత్రి ఎవరూ లేని సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా దుస్తులు మరియు విలువైన దస్తావేదులు, సర్టిఫికెట్లు కాలిపోయినట్లు ఇంటి యజమాని తెలిపారు. వివరాల మేరకు వంకా వెంకటేశ్వర్లు తడ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. అతను బంధువుల వివాహానికి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం వెళ్లారు తిరిగి మంగళవారం సాయంత్రం వచ్చేసరికి ఇంట్లో కరెంటు వైర్లు షార్ట్ సర్క్యూట్ అయి దుస్తులు అతని సర్టిఫికెట్లు కాలిపోయినట్లు తెలిపారు ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఈ సంఘటన జరిగిందని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కానిస్టేబుల్ వంకా వెంకటేష్ కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## తొట్టంబేడు సబ్ ఇన్స్పెక్టర్ కె ఈశ్వరయ్య బాధ్యతలు స్వీకరణ

**తొట్టంబేడు మేజర్ న్యూస్ :** తొట్టంబేడు మండలం నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా కే ఈశ్వరయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కే ఈశ్వరయ్య ఎర్ర వారి పాలెం పోలీస్ స్టేషన్ నుండి తొట్టంబేడు మండలానికి బదిలీపై రావడం జరిగింది. ఫోటో రైట్ అప్ ఎస్సై కే ఈశ్వరయ్య

## బీజేపీ సభ్యత్వ నమోదు

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలో భారతీయ జనతా పార్టిని బలోపేతం దిశగా ముందుకు వెళ్తున్నామని భారతీయ జనతా పార్టి మండలాధ్యక్షులు కడియాల మనోహర్ తెల్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ రెండవ తేది నుండి చౌడేపల్లి మండలం లోగల 19 గ్రామపంచాయతీలలో బి.జే.పి పార్టి సభ్యత్వ నమోదు పక్రియ ప్రారంభిస్తామని,సభ్యులుగా చేరదలచిన వారు 8800002024 అనే నెంబర్ కు మిస్సిడ్ కాల్ ఇచ్చి దేశం కోసం– దర్మం కోసం సభ్యత్వాన్ని తీసుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా యువ కిసాన్ మోర్చా ఐటి సెల్ కన్వీనర్ గంధోడి ప్రవీణ్ ,రెడ్డెప్ప,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఫెషర్స్ డే వేడుక..



**కుప్పం, మేజర్ న్యూస్:** నూతనంగా చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ కుప్పం ప్రభుత్వ వృత్తి విద్య కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.కొత్తగా మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులను రెండవ సంవత్సరం విద్యార్థులు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలను విద్యార్థులకు ఘనంగా నిర్వహించారు.అదేవిధంగా రెండవ సంవత్సరం విద్యార్థులు తమ అనుభవాలను విద్యాబుద్ధులు నేర్పించే గురువులను స్మరించుకుంటూ నూతన విద్యార్థులకు స్వాగతం పలకడం జరిగింది.. వారికి కూడా స్నేహపూరిత సత్సంబంధాలు ఉండాలని ఆకాంక్షించారు.. ఫ్రెషర్స్ డే సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది . కూచిపూడి కళాకారిని కల్పనని విద్యార్థులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రిన్సిపాల్ లో ఎమ్మెల్సీ కళాశాల ప్రిన్సిపాల్ వాసుదేవ రెడ్డి జ్యోతి స్వరణ్, జగదీష్ బాబు, షహీన్ తాజ్ ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో వేడుకగా ఉట్లోత్సవం

**తిరుమల మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల్లో భాగంగా తిరుమలలో బుధవారం ఉట్లోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించిన మరునాడు ఉట్లోత్సవాన్ని(శిక్యోత్సవం) నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులోభాగంగా శ్రీమలయప్ప స్వామి బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామి మరో తిరుచ్చిపై తిరువీధులలో ఊరేగుతూ పలు ప్రాంతాల్లో ఉట్లోత్సవాన్ని తిలకించారు. ముందుగా శ్రీమలయప్ప స్వామి, శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా శ్రీ పెద్దజీయర్ మఠానికి వేంచేపు చేశారు. అక్కడ ఆస్థానం చేపట్టారు. ఆ తరువాత శ్రీవారి ఆలయం ఎదుట ఉట్లోత్సవం ఉత్సాహంగా జరిగింది. సాయంత్రం నుండి రాత్రి వరకు ఆద్యంతం కోలాహలంగా పలు ప్రాంతాల్లో సాగిన ఈ ఉట్లోత్సవంలో స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉట్లను పగలగొట్టారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, తిరుమల చిన్నజీయర్‌స్వామి, ఈవో శ్యామల రావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, డెప్యూటీ ఈవో భాస్కర్, పేష్కర్ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.





## అంతర్జాతీయ వ్యాపారం శ్రీలంకకు ఎంతో అవసరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారతదేశంతో అంతర్జాతీయ వ్యాపార రంగంలో శ్రీలంకకు ఎంతో అవసరమని, అత్యవశకమని కొలంబో విశ్వ విద్యాలయం, ఆర్థిక శాఖ విభాగం సీనియర్ ఆచార్యులు కే.అమృత లింగం అన్నారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మహిళా అధ్యయన విభాగం కేంద్రం, ఎస్వీయూలోని ఆర్థిక గణాంక శాస్త్రం విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సును బుధవారం సావేరి అతిథి గృహంలో ఘనంగా ప్రారంభించారు. "అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలు : (ఎస్డిజి) స్థిరమైన అభివృద్ధి సవాళ్లు" అనే అంశంపై నిర్వహించిన ప్రారంభ సదస్సులో శ్రీలంకకు చెందిన కొలంబో విశ్వవిద్యాలయపు ఆర్థిక శాస్త్రం విభాగం సీనియర్ ఆచార్యులు కే అమృత లింగం ముఖ్యత వివాహాలు మాట్లాడారు. శ్రీలంక అంతర్జాతీయ సంబంధాలలో కరోనా పరిస్థితుల సమయంలో చైనా సహాయం తీసుకోవడంలో విఫలమైందని, అదే సమయంలో భారతదేశం సహాయ సహకారాలు మరువలేమని వెల్లడించారు. భారతదేశంతో వర్తక, వాణిజ్య రంగాలలో శ్రీలంకకు ఎంతో మేలు చేకూరుతుందని, శ్రీలంక భారతదేశంలో సత్సంబంధాలను కొనసాగించాలని చెప్పారు. అంతర్జాతీయ సంబంధాల వలన ఒక దేశం యొక్క జాతీయ ఆదాయం స్థిరంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఐక్యరాజ్యసమితి యుఎన్డిపి ప్రవేశపెట్టిన స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడంలో ప్రతి దేశం తమ యొక్క సహాయ, సహకారాలను అందించాలన్నారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల కోసం ప్రతి దేశం అంతర్జాతీయ వ్యాపార రంగంలో ప్రతి దేశంతో సత్సంబంధాలను కొనసాగించాలని సూచించారు. ఆర్తి శాస్త్ర విద్యార్థులు పరిశోధనా రంగం వైపు ఆసక్తి చూపించాలని వివిధ దేశాల ఆర్థిక సంబంధాలను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. సోషల్ సైన్సెస్ ఇన్చార్జ్ డీన్ ఆచార్య కిరణ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ కరోనా కష్టకాలంలో, యుద్ధ సమయంలో ఇతర పరిస్థితులలో ఆహార వస్తువుల ధరలు పెరిగినప్పుడు ఒక దేశానికి మరోక దేశం, ఒక రాష్ట్రానికి ఇంకొక రాష్ట్రం సహాయ, సహకారాలు అందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా అన్ని దేశాల మధ్య శాంతి, సామరస్యం అంతర్జాతీయ రంగంలో సరైన సత్సంబంధాలను నెలకొల్పాలంటే ఇవి ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఆర్ముగం, ఆచార్య కృష్ణమూర్తి, డాక్టర్ గీతాంజలి, సదస్సు కన్వీనర్లు డాక్టర్ పి మాధవి, డాక్టర్ సునీత, మహిళా అధ్యయన విభాగం విభాగాధిపతి డాక్టర్ నీరజ, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థినీలు, పాల్గొన్నారు.




# ప్రజలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం తగదు

- మారుతున్న జీవనశైలికి అనుగుణంగా మెరుగైన వైద్య సదుపాయాల ఏర్పాటు : చిత్తూరు ఎంపి
- ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడానికి చర్యలు
- గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు : జిల్లా కలెక్టర్
- ఆరోగ్యమే మహాభాగ్యం
- మండల కేంద్రంలో పి హెచ్ సి నిర్మాణంతో అభివృద్ధికి తొలి అడుగు
- పూతలపట్టు ఎమ్మెల్యే కే.మురళీమోహన్



**యాదమరి, మేజర్‌న్యూస్:** మారుతున్న జీవనశైలిని బట్టి ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అవసరమని, ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు పేర్కొన్నారు. బుధవారం యాదమరి మండలంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు ఎమ్మెల్యే కే.మురళి మోహన్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉండరాదని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. గతంలో పట్టణ ప్రాంతాలలో మాత్రమే మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉండేవారని, ప్రస్తుతం మారుతున్న జీవన శైలితో దేశవ్యాప్తంగా పట్టణాలు, నగరాలతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలు సైతం మధుమేహానికి,కంటి సమస్యకు గురౌతున్నారన్నారు. మధుమేహం ప్రాణాంతక వ్యాధి కాకపోయినా నిర్లక్ష్యం చేయరాదని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా క్రమం తప్పకుండా చికిత్స పొందాలని అన్నారు. కంటి శుక్లాలు, ఇతర సమస్యలకు వైద్యం చేయించుకోవాలన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటే రాష్ట్రం తద్వారా దేశం బాగుంటుందన్నారు. యాదమరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పిహెచ్‌సిలో వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని,ప్రజలు వినియోగించుకోవాలని, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర పరిస్థితుల్లో జిల్లా ప్రధాన ఆసుపత్రికి రావాలసిన అవసరం లేకుండా వైద్య సదుపాయాలు పొందవచ్చునన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాదమరి మండలంలో రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోని గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు చేస్తారన్నారు. మండల కేంద్రంలో రూ. ఒక కోటి 46 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, అధిక శాతం బి పి, షుగర్ తో బాధపడు తున్నారని, ఆశాలు, ఏఎన్‌ఎంల వద్ద వీటికి మందులను అందుబాటులో ఉంచడం జరిగిందని, అవసరమైన వారు తీసుకుని వాడాలన్నారు. గ్రోత్ హెల్త్ యూనిట్ ల కోసం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు రూ.4 కోట్లు మంజూరు చేసిందని, వీటితో ఎంఆర్ఐ, సిటి స్కాన్‌లు అందుబాటులోకి రావడం జరుగుతుందని, వీటిని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, నియోజకవర్గంలో యాదమరి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ప్రారంభించుకుని అభివృద్ధికి తొలి అడుగు వేశామన్నారు. త్వరలో రోడ్డు నిర్మాణాల మంజూరుకు కృషి చేసి పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, వైద్య రంగం అభివృద్ధికి భారత ప్రధాని నరేంద్ర మోడి, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ లతో కలసి అనేక సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు. నియోజకవర్గంలో అత్యవసర వైద్య సేవల నిమిత్తం వైద్య బృందం మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నారని, వైద్య బృందం లోని వైద్యులు, సిబ్బందిని ఈ సందర్భంగా అభినందిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రభావతి దేవి, ఆర్ అండ్ బి ఎస్‌ఈ ఉమా మహేశ్వర్ రెడ్డి, అదనపు డిఎం హెచ్‌ఓ వెంకటప్రసాద్, చిత్తూరు ఆర్డీఓ చిన్నయ్య, తహసిల్దార్ పార్థసారధి, సంబంధిత అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.





## శ్రీసిటీని సందర్శించిన సీజీఎస్టీ కమిషనర్

**శ్రీసిటీ, మేజర్‌న్యూస్:** సీజీఎస్టీ ఆడిట్ కమీషనర్ (ఆంధ్రప్రదేశ్) పి.ఆనంద్ కుమార్ బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలు, కంపెనీలకు అందిస్తున్న వివిధ సదుపాయాలు, ఇక్కడ చేపడుతున్న సుస్థిరతా చర్యలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలను వివరించారు. శ్రీసిటీ గురించిన వివిధ అంశాలను తెలుసుకునేందుకు ఎంతో ఆసక్తి కనబరిచిన ఆనంద్ కుమార్, శ్రీసిటీ అభివృద్ధి పట్ల యాజమాన్య కృషిని ప్రశంసించారు. బహుళ రంగాలలో పెరుగుతున్న ఎగుమతి కార్యకలాపాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. జీఎస్టీ చెల్లింపులోనూ శ్రీసిటీ పనితీరును కొనియాడారు. ఆనంద్ కుమార్ పర్యటన తమకెంతో ముఖ్యమైనదంటూ డాక్టర్ సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. ఆయన పరిశీలనలు, సూచనలు శ్రీసిటీ మరింత అభివృద్ధికి అత్యంత విలువైనదిగా ఆయన పేర్కొన్నారు.



జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116